


2 లో..

## అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 17 సెప్టెంబర్ 2025 పేజీలు : 14






2 లో..

## మెనూ ప్రకారమే పౌష్టికాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో మంగళవారం అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హన్మంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు.

## తిరుమలగిరి మండలంలో

# కొత్తగా 4 వేల మందికి భూపట్టాలు

నల్గొండ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

సర్వేలో 3వేల మంది అనర్హులు గుర్తింపు

మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..





2 లో..

## సాగర్ ప్రాజెక్టు భారీగా

# వరద ప్రవాహం

14 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల

జలాశయానికి1,62,318 క్యూస్సెక్కుల ఇన్ ఫ్లో

588.40 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం

## నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా శరత్ చంద్ర పవార్...



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)

వార్షిక తనిఖీ లో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారము నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా పట్టణ పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది, పనితీరు ను అడిగి తెలుసుకున్నారు,ఆ తరువాత స్టేషన్ రికార్డు ను పరిశీలించరు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వ చ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు త్వరగా పరిష్కరించాలి.

## శివన్నగూడెం రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయండి

శివన్నగూడెం రిజర్వాయర్ పనుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



7 లో..

# మెనూ ప్రకారమే పౌష్టికాహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ఆలేరు సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో మంగళవారం అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హన్మంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రంలో ఎంత మంది పిల్లలు వస్తున్నారని,బాలింతలు, గర్భిణి స్త్రీలు ఎంతమంది వస్తున్నారని రిజిస్టర్ చెక్ చేశారు.రోజు పిల్లలు , గర్భిణులు, బాలింతలు వస్తున్నారా, వాళ్ళకి రోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, పాలు గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. గర్భిణి తో ఉన్న మహిళ తో కలెక్టర్ హన్మంతరావు ఫోన్ లో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో రోజు భోజనం పెడుతున్నారా,పాలు ఇస్తున్నారా అని గర్భిణీమహిళను అడిగి తెలుసుకున్నారు,ప్రతినెల ఆస్పత్రి కి వెళ్లి చెకప్ లు చేసుకుంటున్నారా, ఆశ వర్కర్లు ప్రతి రోజు మీతో మాట్లాడుతున్నారా అని అడిగారు, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, డెలివరీ కి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని వారికి సూచించారు.అనంతరం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ఎన్ని రోజులు అయిందని, ఇంటి నిర్మాణం కోసం మేస్త్రీ కి ఎంత డబ్బులు ఇస్తున్నావ్,ఇటుక కొనుగోలు చేయడానికి ఎంత రేటు కు తీసుకున్నారని లబ్ధిదారురాలిని అడిగి తెలుసుకున్నారు. మేస్త్రికి రోజువారీగా కూలీ ఇస్తున్నానని,ఇటుకకు 7 రూపాయలు పడిందని, ఇసుక ప్రభుత్వమే ఉచితంగానే ఇస్తున్నదని ఆమె కలెక్టర్ కు తెలిపారు. నిర్మాణం పూర్తయినంత వరకు బిల్లులు వచ్చాయా అని అడిగితే వచ్చాయని ఆమె తెలిపారు.స్లాబ్ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఇంటి ముందు గుంతల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వాటి మీద చేరి డెంగ్యు జ్వరం వచ్చే అవకాశం ఉంటుందని వారం రోజులకి ఒక్కసారి నీటిగుంతల్ని శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

మిర్యాలగూడ,సెప్టెంబర్ 16, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో సీడీపీఓ మమత పర్యవేక్షణ లో అంగన్వాడీ టీచర్లకు పోషన్ భీ - పడాయి భీ కార్యక్రమం కింద 3రోజుల శిక్షణ కార్యక్రమాన్నిమంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పోషన్ భీ - పడాయి భీ కార్యక్రమం అర్బన్ టీచర్స్ ఒక బ్యాచ్ గాను, రూరల్ టీచర్స్ ఒక బ్యాచ్ గానూ, మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత సూపర్వైజర్లు షెడ్యూల్ ప్రకారం ఈనెల 16 నుండి 18 వరకు మూడు రోజులపాటు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 3 నుండి 6 సంవత్సరాల ప్రీ స్కూల్ పిల్లల పూర్వ ప్రాథమిక విద్య గురించి అంగన్వాడీ టీచర్స్ కు ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలోసూపర్వైజర్లు రాధిక, వాణి, లీలాకుమారి,నజీమాబేగం, నాగమణి, పద్మ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



# తిరుమలగిరి మండలంలో కొత్తగా 4వేల మందికి భూపట్టాలు

**సర్వేలో 3వేల మంది అనర్హులు గుర్తింపు**

**మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి**

**రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**నల్గొండ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యల పై అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖతో కలిసి మంత్రిగారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమల గిరి (సాగర్) మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# సాగర్ ప్రాజెక్టు భారీగా వరద ప్రవాహం

**14 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల**

**జలాశయానికి1,62,318 క్యూస్సెక్కుల ఇన్ ఫ్లో**

**588.40 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం**

**నాగార్జునసాగర్: సెప్టెంబర్16 (ప్రజా జ్యోతి)**

ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం పెరగటంతో మంగళవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు 14 క్రష్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటం తో ఎగువ జలాశయాలన్ని ఇప్పటికే నిండుకుండల మారడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విసుదల చేస్తున్నారు ఒక్క సారిగా సాగర్ జలాశయం కు వరద ప్రవాహం పెరిగింది.దీనితో మంగళవారం మధ్యాహ్నం డ్యామ్ 6 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.సాయంత్రానికి వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగటంతో మరో 8గేట్లను మొత్తం 14గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,11,048 క్యూస్సెక్కుల నీటి విడుదలను కొనసాగిస్తున్నారు ఎన్ఎస్పీ అధికారులు. శ్రీశైలం ప్రాజెక్టు క్రష్ట్ గేట్లు మరియు కుడి,ఎడమ జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 1,62,318 క్యూస్సెక్కుల నీటిని నాగార్జునసాగర్ జలాశయానికి విడుదలచేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.40 అడుగులవద్ద నీరు నిల్వవుంది .డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 307.2834 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,048 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 6022 క్యూసెక్కుల నీటిని ,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 1,62,328 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి ... ఎంపీడీవో.



**నడిగూడెం, సెప్టెంబర్ 16 ,(ప్రజా జ్యోతి:**

ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులు అనారోగ్యబారిన పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వసతి గృహ పరిసర ప్రాంతాలలో బ్లైటెక్ మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ ప్రకారం, రుచికరమైన,నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని వార్డెన్ లతీమూన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల నూతన కమిటీ





**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి ):**

తాపీ మేస్త్రీల ఏడవ మండల మహాసభ నార్కట్ పల్లి మండల కేంద్రంలో నర్ర రాఘవరెడ్డి భవనంలో మంద ఎల్లయ్య అధ్యక్షతన జరిగినది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న పాల్గొని, సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాపీ మేస్త్రీల నూతన మండల కమిటీ అధ్యక్షునిగా మంద ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా కుక్కల వెంకన్న ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బల్లెద్దు సైదులు, సహాయ కార్యదర్శి మేడి యాదయ్య, ముప్పిడి లింగాలు, మంద వెంకటేష్, కోశాధికారి దొడ్డి రాజు, మొత్తం 20 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకోబడింది.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**ఆలేరు, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):**

ఆలేరు మున్సిపల్ 12వ వార్డ్‌లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొరుటూరి నర్సమ్మ, జల్లి కొమురమ్మ, బైరి రాజమ్మ కుటుంబాలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలన్న గారి ఆదేశాల మేరకు, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం ఏ ఎజాస్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మల్లెల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సాయం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొన్నే మల్లేష్, జూకంటి సంపత్, 2వ వార్డు ఇంచార్జ్ కలకుంట్ల లోకేష్, జల్లి నాగరాజు, 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్, బరిగె శ్రీనివాస్, ఎండి జావిద్, గద్దమీది సాయినాథ్, రేగు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులను స్మరించిన సభలు

**ఆలేరు, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**



:వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన యోధులను స్మరించుకుంటూ ఆలేరు మండలంలోని గుండ్లగూడెం, పటేల్ గూడెం, శ్రీనివాసపురం, కొలనుపాక గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సభలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఆలేరు ప్రాంతం సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించి, నిజాం పాలనలో బానిసత్వం నుండి విముక్తి కోసం ఈ ప్రాంత ప్రజలు బంధూకులు పట్టుకొని పోరాడిన గడ్డ ఇది" అని అన్నారు. వేలాది ఎకరాల భూములను పంచి జమీందారుల, జాగిర్దారుల దోపిడీని అరికట్టిన చరిత్ర కమ్యూనిస్టులదేనని, యువత పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని నేటి రూపాంతరం చెందిన దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఖండిస్తూ, రజాకార్లకు తొత్తులుగా వ్యవహరించిన వారు ఈరోజు విలీనం, విమోచన పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు అని అన్నారు. ఆనాటి పోరులు నాలుగు వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సాయుధ రైతాంగ పోరాట చరిత్రను గుర్తు చేశారు. ఆలేరు ప్రాంతంలో రజాకార్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన రొండ్ల పుల్లయ్య, పునలోజు వీరయ్య, ఎలగందుల లక్ష్మి నర్సయ్య, బిర్రు నారాయణ, నూతి నర్సయ్య, చిన్నం సాయిలు వీరులను స్మరించారు. ఈ దాడుల్లో కామ్రేడ్ ఏసి రెడ్డి నరసింహా రెడ్డి గారి తొడలో బుల్లెట్ దూసుకెళ్లినా ఆయన పోరాటం ఆపలేదని, అనంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి, జనగాం ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా ఉద్యమాలు నడిపారని చెప్పారు. సంస్మరణ సభ అనంతరం పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన వీర పోరాట యోధులు కామ్రేడ్ ఏసీ రెడ్డి నరసింహారెడ్డి, బొమ్మకంటి లక్ష్మీ నరసయ్య, గ్యార బాలయ్య, ఎంటిక రాములు, కొండం నర్సిరెడ్డి, గ్యార సిద్దయ్య, దూసరి సత్తయ్య స్థూపాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మాటూరి బాలరాజు, ఎం ఏ . ఇక్బాలు, గడ్డం వెంకటేష్, జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీఐటీయూ మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, పిక్క గణేష్, మిట్ట శంకరయ్య, రవాణ్, వద్దే మైన వెంకటేష్, గణగాని మల్లేష్, చెక్క పరుశరాములు, నిడి గోంద వాలి, కొండం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల పోరాట ఫలితమే తెలంగాణ సాయుధ పోరాటం

**4000 వేలమంది కమ్యూనిస్టుల అమరత్వమే సాయుధ పోరాటం**

**తెలంగాణ సాయుధ పోరాటంలో బీజేపీ పార్టీ నాయకులు ఒకరైన అమరులైనరా**

**అడ్డగూడూరు సెప్టెంబర్16(ప్రజా జ్యోతి)–**



అడ్డగుడూర్ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి హాజరై మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి రాజకరులను ఎదిరించిన ఘనత కమ్యూనిస్టు నాయకులదాన్ని అన్నారు అలాంటి పోరాట పటిమ గలిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఈ నాటి బీజేపీ నాయకులు మదే అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. అదే విధంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ రేపు మండల వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా 30 బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించి అమరులైన కమ్యూనిస్టు నాయకులను స్మరించుకుంటునం అన్ని అన్నారు అనంతరం మండల కేంద్రంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ముగింపు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ప్రజలు అందరు స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అడ్డగుడూర్ మండల కమిటీ సభ్యులు వల్లంబట్ల శ్రీనివాసరావు, మాధను థామస్,బండి నర్సింహా స్వామి,కురేమిటి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమితే సహించేది లేదు:

ఆలేరు, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలేరు పట్టణంలో సిపిఎం పార్టీ జెండాను సీనియర్ నాయకుడు గనగాని మల్లేశం ఆవిష్కరించారు. పట్టణ బస్టాండ్ వద్ద ఏసి రెడ్డి నరసింహారెడ్డి స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం రజాకారులకూ, జాగీర్దారులకూ వ్యతిరేకంగా బడుగు జనం సాగించిన పోరాటం. కొంతమంది మతోన్మాద శక్తులు ఈ చరిత్రను హిందూ–ముస్లిం పోరాటంగా వక్రీకరించడం సహించేది లేదు అని హెచ్చరించారు. సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులై నిజాం రజాకార సైన్యానికి ఎదురుపడ్డారని, అనంతరం నెహ్రూ ప్రభుత్వం కమ్యూనిస్టులను అణచివేసి మూడు వేల ఐదు వందల మందిని హత్య చేసిన చరిత్రను గుర్తు చేశారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం నాయకులు షోయబుల్లా ఖాన్, బందగి లాంటి వారిని సైతం గుర్తు చేశారు. సాయుధ పోరాటాన్ని మతాల మధ్య పోరాటంగా చూపే ప్రయత్నం బిజెపి మానుకోవాలి, లేకపోతే తెలంగాణ పల్లెలు తగిన గుణపాఠం చెబుతాయి అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాటూరి బాలరాజు, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మోరిగాడి రమేష్, వద్దేమాన్ బాలరాజు, జూకంటి పౌలు, తాళ్లపల్లి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పై అసత్యాలు మాట్లాడటం కేటీఆర్ కు తగదు

### యూరియా పక్కదారి పట్టిందని దమ్ముంటే నిరూపించు

### - మాజీ ఎంపిటిసి ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 16,( ప్రజాజ్యోతి ):

సేవా కార్యక్రమాలతోమిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల ఆదరణ పొందిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసత్య ఆరోపణలు చేయటం తగదని, దమ్ముంటే యూరియా పక్కదారి పట్టిందని కేటీఆర్ నిరూపించాలని మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి సవాలు విసి రారు. స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ వద్ద గన్ మెన్ గా పనిచేసిన నాగు నాయక్ ఎమ్మెల్యేకి తెలియకుండా వ్యవసాయ అధికారులకు ఫోన్ ఫోన్ చేసినంత మాత్రాన లారీ లోడ్ యూరియా పక్కదారి పట్టిందని నానా యాగి చేయడం పచ్చ కామెర్లు వచ్చిన రోగి తీరును తలపిస్తుందని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకుతిన్న బిఆర్ఎస్ నాయకులకు ప్రతిదీ అక్రమంగా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. తనకు తెలియకుండా గన్ మేన్ ఫోన్ చేయటాన్ని గుర్తించిన అతనిపై ఉన్నతాధికారులకు ఫోన్లో ఫిర్యాదు చేసిందే ఎమ్మెల్యే అని అన్నారు. అంత నిజాయితీగా ఉన్న ఎమ్మెల్యే పై లోకల్ నాయకుల మాటలు నమ్మి కేటీఆర్



అసత్య ఆరోపణలు చేయటం పద్ధతి కాదన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా పక్కదారి పట్టకుండా నిరంతరం ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని పంపిణీ చేస్తున్న ఘనత ఎమ్మెల్యే బిఎల్ఆర్ దేన ని అన్నారు. కేటీఆర్ కు దమ్ముంటే యూరియా పక్కదారి పట్టిందని నిరూపించాలని సవాల్ చేశారు. లేనిపక్షంలో అసత్యాలు మాట్లాడినందుకు ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బెల్ట్ షాపు నిర్వహిస్తున్న బోయ సత్తయ్యకు రిమాండ్

సంస్థాన్ నారాయణపురం,



సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామానికి చెందిన బోయ సత్తయ్య మద్యం బెల్టు షాపు నడుపుతున్న కేసులో నల్లగొండ జైలుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై జగన్ తెలిపారు. బోయ సత్తయ్య అక్రమంగా మద్యం అమ్ము తుండగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అట్టి కేసులో సత్తయ్యకు చౌటుప్పల్ కోర్టు కోర్టుకు హాజరు కాలేదన్నారు. కోర్టుకు హాజరుకానందుకు సత్తయ్యకు వారెంట్ జారీ చేసినా కోర్టు వాయిదాలకు మళ్లీ హాజరు కాలేదన్నారు. దీనితో బోయ సత్తయ్యను చౌటుప్పల్ కోర్టు జడ్జి నల్లగొండ జిల్లా జైలుకు రిమాండ్ చేసినట్లుగా ఎస్ఐ జగన్ వివరించారు.

## ఆలేరు మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

ఆలేరు, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మంగళవారం ఆలేరు మండలంలోని



అన్ని గ్రామాల్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలేరు సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ సిపిఐ అనేక పోరాటాలు నడిపి పేదలకు భరోసా ఇచ్చి, పది లక్షల ఎకరాల భూములు పంచి, తాగునీరు-సాగునీరు అందించడంలో చరిత్ర సృష్టించింది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, లావణ్య భూములకు పట్టాలు, ప్రభుత్వ భూములకు హక్కులు వెంటనే ఇవ్వాలని కోరారు. కొలనుపాకలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు రాజు, కందుల మధు, గొట్టిపాముల రాజు, యాదగిరి, సిపిఐ ఆలేరు మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మాటూరు జానమ్మ, జాంగిరిబి, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన చింతాబాబు మాదిగ

చెప్పు దప్పు మాదిగలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి

దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింతాబాబు మాదిగ

కోదాడ టౌన్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):

చెప్పులు కుట్టుకొని డప్పులు కొట్టుకునే మాదిగలకు ప్రభుత్వం ఆరువేల రూపాయల పెన్షన్ ను మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హైదరాబాదులో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకత్వంతో మర్యాదపూర్వంగా కలిసి సమస్యలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో దళితులకు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయాలని కోరారు. అనంతరం మంత్రుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్రల శ్రీనివాస్ మాదిగ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ మాదిగ ఉన్నారు.



## డ్రైనేజీ కాలువ మాన్ హోల్ ను మరమ్మత్తు చేపించాలి

సెప్టెంబర్ 16 వేములపల్లి ప్రజాజ్యోతి:-

వేములపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర డ్రైనేజీ కాల్వ మాన్ హోల్ కూలిపోఇ నెల కావస్తున్నా అయినా గాని అదికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు, ఇట్టి విషయం పై ఈరోజు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ని కలిసి ఈ సమస్యపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టల సందీప్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాట్లాడుతూ వేములపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్కన గ్రామపంచాయతీ వేములపల్లి ఎంఈఓ ఆఫీస్ బస్టాండ్ మెయిన్ సెంటర్లో ఇలా మాన్ హోల్ కూలిన డ్రైనేజీ కాలువ అక్కడ స్కూలుకు పోయే విద్యార్థులు, మరి ముఖ్యంగా అక్కడ ఒక అంగన్వాడి స్కూల్ ఉన్నది, చిన్న పిల్లలు ఎప్పుడు అటువైపు వెళ్లిన ఆ డ్రైనేజీ కాలువలో పిల్లలు పడతారనేది తల్లిదండ్రుల్లో భయంగా ఉన్నది అని అన్నారు. మండల కేంద్రంలో మరీ ముఖ్యంగా ఆ డ్రైనేజీ అలా కనపడే నెల రోజులు దాటింది , టోల్గేట్ రోడ్డు మేనేజ్మెంట్ వాళ్ళని అడిగితే అది మాకు సంబంధం లేదు గ్రామపంచాయతీకి సంబంధించింది అంటున్నారు కావున ఇట్టి విషయంపై ఈరోజు స్థానిక ఎంపీడీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు ఈ దరఖాస్తు పై



సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కారం చేస్తాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కారం చేసి ప్రజలకు ,చిన్న పిల్లలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే తక్షణమే మరమ్మత్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందీప్ మాదిగ పుట్టల తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పత్తి వరి పంటలకు సలహా సూచనలు

మునుగోడు, సెప్టెంబర్, 16, (ప్రజా జ్యోతి) మునుగోడు మండలం కేంద్రంలోని పలివెల గ్రామం లో వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ రైతుల యొక్క పత్తి మరియు వరి పంటలు సందర్శించి రైతులతో మాట్లాడుతూప్రత్తిలో తామర పురుగు. ఎర్ర నల్ల. పచ్చ దోమ, రసం పీల్చే పురుగులు మరియు కాయ కుళ్ళు తెగులు ను గమనించి, వాటి నివారణ కొరకు ఇథియాన్ 40% ० సైపర్మెత్రిన్ 5% మందు ఏ 2.5 మి.లీ.లు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి మరియు వేప నూనె 1500 %జూజూ౨% ఏ 5 మి.లీ. లు ఒక లీటరు నీ టికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోమని వేప నూనెతో పురుగుల జీవిత చక్రము గుడ్డు దశలోనే అరికట్ట వచ్చని తెలిపారు. మరియు వరి పంటలో ఆకు ముడతను గమనించి రైతులు తీసుకోవాల్సిన తగు నివారణ చర్యల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ విస్తరణ అధికారి కె. నిఖిల్ కుమార్, మరియు రైతులు గోసుకొండ మల్లేష్, మాదగోని లింగయ్య, గోసుకొండ నరసింహ తదితరులుపాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో

మునుగోడు, సెప్టెంబర్, 16,( ప్రజా జ్యోతి)

మునుగోడు పట్టణ కేంద్రంలోని 2.వ వార్డ్ గాంధీనగర్ కాలనీ కి చెందిన మెట్టు మారమ్మ మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000/రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లా వేళలా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ తరపునుండి ఆర్థిక సహాయం అదేవిధంగా చూస్తానని భరోసానిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏసరాణి సైదులు , ఏసరాణి యాదయ్య ,యాట గౌరయ్య ,మెట్టు స్వామి ,తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం



**తుర్కపల్లి మండలం, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఇంచార్జ్ ఉపాధ్యాయుడు భాశెట్టి విష్ణు ఆధ్వర్యంలో పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో విపరీతంగా కాలుష్యం పెరగడం వల్ల ఓజోన్ పొర పల్చబడుతుందని ,దాని కారణంగా అతినీలలోహిత కిరణాలు భూమిపైకి వచ్చి చర్మ క్యాన్సర్లు రావడం ,పంటలు సరిగ్గా పండకపోవడం వంటివి జరుగుతున్నాయని అన్నారు. దీనిని అరికట్టడం కోసం అందరు విధిగా సాధ్యమైనంతవరకు ప్రజా రవాలను వినియోగించుకోవాలని కోరారు. ఏసీల వాడకాన్ని, రిఫ్రిజిరేటర్ల వాడకాన్ని తగ్గించడం మంచిదని, ఒకవేళ వాటిని వాడినట్లయితే ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్నటువంటి వస్తువులను ఉపయోగించాలన్నారు. ప్రతి ఒక్కరు విధిగా కేంద్ర ప్రభుత్వం సూచించినట్లుగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించినట్లయితే కొంతవరకు మనం కాలుష్యాన్ని అరికట్టగలమని ,తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేసా శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, శ్రీరామ్ బట్ల మాధురి, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ ,ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, భూక్య గోవింద్, సి ఆర్ పి పెద్దాకుల భాస్కర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**మునుగోడు, సెప్టెంబర్, 16, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి యుగంధర్ రెడ్డి, మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవంతో కూడుకున్న వృత్తి అని ఉపాధ్యాయుడు విలువలతో కూడిన విద్యను అందించినప్పుడు దేశంలో గొప్ప గొప్ప విద్యావేత్తలుగా సైంటిస్టులుగా దేశానికి ఉపయోగపడే పౌరులుగా రూపొందుతారని అన్నారు. మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం మాట్లాడుతూ ఈ సంవత్సరం మునుగోడు మండలంలో అత్యధికంగా విద్యార్థుల నమోదు జరిగిందని దానికి ఉపాధ్యాయులు గొప్పగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక అయిన ఎండి.రఫీ, ఎండి.హసన్ హాలీ, ఎస్ నరేష్, పి. కోటేశ్వరరావు, కే. లింగమ్మ, సిహెచ్. మయూరి, జే.ధనలక్ష్మి, ఎస్.కే.వాలీభాషా, ఎం.మురళి, జే.ధనలక్ష్మి, కె.జ్యోతి, ఏ.సత్యనారాయణ, సీ.రామకృష్ణ, యెన్.యుగంధర్ రెడ్డి, ఎం.మల్లేశం, వజ్రా షేక్,విశాలాక్షి, జే. చంద్రమౌళి, బి. అంజయ్య లను ఘనంగా సన్మానించారు.

# రాష్ట్ర స్థాయి తైక్వాండో విజేతలకు ఘన సన్మానం

**నాంపల్లి తహసీల్దార్ గూగులోత్ దేవా సింగ్**

**నాంపల్లి, సెప్టెంబర్,16(ప్రజా జ్యోతి):**




తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులకు ఆత్మరక్షణ పెరగడంతో పాటు, శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని నాంపల్లి తహసీల్దార్ గూగులోత్ దేవా సింగ్ అన్నారు. ఈ నెల 12,13,14 తేదీలలో గద్వాలలో రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు జరిగినవి. ఇట్టి పోటీలలో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించారు. రాష్ట్రస్థాయి పతకాలు సాధించిన విద్యార్థుల్లో కె. నిఖిల్ ఐదవ తరగతి బంగారు పతకం, ఈ. దేవ వర్షిని మూడవ తరగతి కాంస్య పతకం, బి.లలిత మూడవ తరగతి కాంస్య పథకం లను ముగ్గురు విద్యార్థులు సాధించారు. పతకాలను సాధించిన విద్యార్థులకు మంగళవారం నాడు నాంపల్లి తహసీల్దారు గూగులోత్ దేవా సింగ్ మెడల్స్ ను, సర్టిఫికెట్స్ లను అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ పోటీలలో డి. అక్షిత్ ఐదవ తరగతి, ఈ.దేవానంద్ మూడవ తరగతి, పి.హర్షవర్ధన్ 5వ తరగతి, సి.హెచ్. నిశాంత్ ఆరవ తరగతి, బి.అభయ్ రామ్ ఆరవ తరగతి, ఎ. కీర్తన కుమారి మూడవ తరగతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి నాంపల్లికి, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ట్రైనర్ రమేష్, గాదెపాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**తుర్కపల్లి మండలం ,సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కోట నర్సమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి మాజీ జెడ్పిటిసి బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట సురేష్ ,తలారి అశోక్ ,బండారి శ్రీను, ఎడపల్లి మల్లేష్, గడ్డమీది యాదగిరి, జేరిపోతుల బాబు, ఆకుల సతీష్, కోట భాస్కర్ ,కోట ఆంజనేయులు, కోట శంకర్, నరసింహ, పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి)**

:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు నర్సయ్య మాట్లాడుతూ హిందీ దేశ భాష అని, మన రాజ భాష అని అన్నారు.స్వాతంత్ర్య సంగ్రామంలో దేశ ప్రజల అందరినీ ఐక్యం చేయడంలో హిందీ భాష ప్రముఖ పాత్ర వహించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు, హిందీ బాషా అభివృద్ధికి విశేష కృషి చేసిన తార సాహెబ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుఈవీ నరసింహమూర్తి, జిల్లా హిందీ రిసోర్స్ పర్సన్లు జి.సత్యనారయణ,ఆనంద భాస్కర్, నామ నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఉషారాణి, సుభద్ర , ప్రేమ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ లో ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

**ఎక్స్పో ఎగ్జిబిషన్ ఫోటోగ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగం**

**అధ్యక్షులు దాకి నరసింహ**

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 16:(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ పట్టణంలో మంగళవారము ఫోటోగ్రాఫర్స్ ఎక్స్పో ఈనెల,19,20,21,తేది న హైదరాబాదులో,నిర్వహించే కార్యక్రమం పోస్టర్లను జిల్లా ఫోటోగ్రాఫర్ల అధ్యక్షులు పసుపులేటి కృష్ణ,భరోసా ఇంచార్జ జానయ్య,తో కలిసి పట్టణ అధ్యక్షులు దాకి నరసింహ పోస్టర్ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు దాకి నరసింహ ఆధ్వర్యంలో,పైలాన్ కాలనీ ఫోటోగ్రాఫర్స్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు,ఈ సందర్భంగా అధ్యక్షులు దాకి నరసింహ మాట్లాడుతూ ఫోటో ఎక్స్పో కార్యక్రమం ఫోటోగ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని నూతన టెక్నాలజీని ఉపయోగించుకుని ఫోటోగ్రాఫర్లు ముందుకెళ్లాలని తెలిపారు, ఎక్స్పోలో ఫోటోగ్రాఫర్ కి సంబంధించిన అధునాతన సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంటాయని ఈ మూడు రోజుల ఎక్స్పో కార్యక్రమాన్ని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ



సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు ఎక్స్పో ఒక మంచి వరం లాంటిది దీనిని ఫోటోగ్రాఫర్లు,అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో,ప్రధాన కార్యదర్శి రాజు, స్వతంత్ర బాబు,అనిల్,వెంకటేష్,కోడా అప్పారావు,శంకర్,ధనరాజ్,తాతారావు, ఇమ్మానియేల్,నాగేందర్ బాబు,తదితరులు,ఉన్నారు.



# ఆలేరులో పోషణ పడాయి శిక్షణా కార్యక్రమం

**ఆలేరు, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

ఆలేరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లకు పోషణ భీ పడాయి భీ శిక్షణా కార్యక్రమం మంగళవారం ఆలేరు పట్టణంలోని వై ఎస్ ఎన్ గార్డెన్ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరానికి ప్రాజెక్టు సీడీపీఓ స్వరాజ్యం రేకల శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి అంగన్వాడి టీచర్స్ కు వివరించారు. శిక్షణలో భాగంగా చిన్నపిల్లల ఆరోగ్యం, పోషకాహారం ప్రాధాన్యత, సమతుల ఆహారం తయారీ విధానాలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించే పద్ధతులు, గర్భిణీ స్త్రీలకు మరియు పాలిచ్చే తల్లులకు అవసరమైన పోషకాహారం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సీడీపీఓ స్వరాజ్యం మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం, మానసిక వికాసం కోసం అంగన్వాడి టీచర్ల పాత్ర ఎంతో కీలకం. పోషకాహారం లోపం వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యలను తగ్గించడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి టీచర్ తన గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి, పిల్లలకు సరైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు.



పోషణ్ అభియాన్ కేంద్ర ప్రభుత్వ పోషణ మిషన్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమ రాణి, జ్యోతి, జంగమ్మ, నజీమునిస, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ రత్నం రాజు పాల్గొని, అంగన్వాడి టీచర్లకు ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్లు, డైట్ చార్ట్ తయారీపై శిక్షణ ఇచ్చారు.

# ఫ్లెక్సీ ప్రింటింగ్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ

**– జిల్లా కార్యవర్గ సభ్యులు వలందాస్ మహేష్, బోయిని పరమేష్ యాదవ్**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)**



మండల కేంద్రంలో ఫ్లెక్సీ అసోసియేషన్ ఓనర్స్ మంగళవారం రోజున సమావేశమై ఫ్లెక్సీ ప్రింటింగ్ బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వలందాస్ మహేష్, బోయిని పరమేష్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఫ్లెక్సీ ప్రింటింగ్ మెటీరియల్, కలర్స్, ముడి సరుకులపై జిఎస్టి విపరీతంగా పెంచడం మరియు రవాణా ఖర్చులు కూడా విపరీతంగా పెరగడం చేత ఫ్లెక్సీ ఇండస్ట్రీపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీ షాప్పై ఆధారపడినటువంటి అనేక మందిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఇబ్బంది కలుగుతుంది. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ ఆదేశానుసారంగా ఈ నెల 17, 18న రెండు రోజులపాటు ఫ్లెక్సీ షాపులు బంద్ ప్రకటించడం జరిగిందని కావున కస్టమర్లు సహకరించాలన్నారు.

# సాయుధ పోరాటాన్ని తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంగా గుర్తించాలి

**– గన్నా చంద్రశేఖర్**

చింతలపాలెం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని తెలంగాణ స్వాతంత్ర్య పోరాట దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ అమరవీరులకు నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాడు భూస్వాములు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర చింతలపాలెం సొంతమని అన్నారు. వేల ఎకరాల భూములను పేదలకు పంచిన పోరాటం చేసిన ఘనత సిపిఐ దే అని అన్నారు. సాయుధ పోరాటాన్ని కొన్ని పార్టీలు వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఆ పోరాటంలో పాత్ర లేని బీజేపీకి దానిపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. "సాయుధ పోరాటం హిందూ%–%ముస్లిం తేడా లేకుండా పేదలు జమీందార్లకు చేసిన పోరాటం. ఇది ఎర్రజెండా స్ఫూర్తితో సాగిన ప్రజా సంగ్రామం" అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం రైతాంగ పోరాట యోధుడు ఉప్పెల వీరారెడ్డి సతీమణి రాములమ్మ ఐదవ వర్ధంతి సభను సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పెల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పెల రామారావు, సాయి, అంకరాజు, నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కూడా తదితరులు పాల్గొన్నారు.



# భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ రేటు చెల్లించాలి

**– తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)**



రంగారెడ్డి జిల్లా గౌరెల్లి నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి-930 గా పిలువబడే రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బుక్ వాల్యూ కాకుండా బహిరంగ మార్కెట్ రేటు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూదాన్ పోచంపల్లి, వలిగొండ మండలాలకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి, వలిగొండ మండలాలకు సంబంధించి 15 గ్రామాలలో 455 ఎకరాలు భూసేకరణ చేసి 42 కిలోమీటర్ల పొడవున మన జిల్లా గుండా రహదారి నిర్మాణం కానున్నదని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లెం రాఘవ రెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్, మంచాల మధు, రైతులు గూడూరు బుచ్చి రెడ్డి, భూపాల్ రెడ్డి, బాణాల ఎల్లారెడ్డి, వారల శేఖర్ రెడ్డి, వారల సుదర్శన్ రెడ్డి, రవీందర్, కంటే లింగస్వామి, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**

మన నాగార్జున సాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా తెలుగు అధ్యాపకులుగా చేరిన శ్రీ దాసరి శ్రీరాములు రచించిన పద్మశ్రీ పలుకులు మినీ కవితలతో కూడిన కవితాత్మక పుస్తకములను కళాశాల ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ చేతుల మీదుగా కళాశాల గ్రంథపాలకులు ఉప్పుల మణిదీప్ ద్వార కళాశాల గ్రంథాలయానికి మంగళవారం ఉచితముగా అందించినారు. ఈ సందర్భంగ కళాశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ గ్రంథాలయాలలోని పుస్తకాలను చదివి ఎంతో మంది పేదలు ఉన్నతమైన గౌరవప్రదమైన స్థాయికి ఎదిగినారు కావున విద్యార్థులు చక్కగ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోని తమ,తమ జ్ఞాన ఫరిదిని పెంచుకోవాలని కోరినారు అలాగే గ్రంథపాలకుడు గ్రంథాలయాలు విజ్ఞాన నేత్రాలని తెలుపుతూ పుస్తకాలను అందించిన దాసరి శ్రీరాములు కి అభినందనలు తెలిపారు అలాగే కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందనలతో కూడిన ధన్యవాదాలు తెలియచేశారు.



# సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలని కలెక్టర్ కు వినతి

**భువనగిరి, సెప్టెంబర్ 16**



(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని ప్రగతి నగర్ లో రాజకీయ పార్టీల,నాయకులు కలిసి గత,10 రోజుల క్రింత బోక్క లక్ష్మణ్ ఇంటి పై సెల్ టవర్ నిర్మిస్తూ వుండగా,అడ్డుకొని సెల్ టవర్ తొలగించాలని పట్టణ సీఐ కి మరియు,మున్సిపాలిటీ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. అయిన యధావిదిగ పనులు కొనసాగి స్తుండడం తో అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల పక్ష పార్టీ ల నాయకులు, మాట్లాడుతూ దాని,వలన రేడియోషన్ వచ్చి ప్రజలకు అన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వెంటనే సెల్ టవర్ ను ఆపాలని డిమాండ్ చేశారు. లేని యెడల ధర్నా నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లోబి ఆర్ ఎస్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి బీజేపీ మాజీ కౌన్సిలర్ నర్సింహా చారి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## టీఎస్యుటిఎఫ్ యూనియన్ సభ్యత్వ నమోదు

మునగాల సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):–
మునగాల మండలంలోని కస్తూరిబా పాఠశాల, మోడల్ స్కూల్, జెడ్ పి హెచ్ ఎస్ (గణపవరం, కొక్కిరేణి, నారాయణ గూడెం, బరాకతి గూడెం, ముకుందాపురం ,ఆకుపాముల), ఎంపీపీఎస్ కొక్కిరేణి గ్రామాలలో గల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి టీఎస్ యుటిఎఫ్ యూనియన్ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి పాండు రంగాచారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విక్రమ్ రెడ్డి, హుస్సేన్, అదేవిధంగా కార్యకర్తలు పొగరు ప్రవీణ్ ,లక్ష్మణాచారి ,రామకృష్ణ నాయక్ ,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 13 మందికి ఘన సన్మానం

**అనంతగిరి, సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :**

అనంతగిరి మండలం లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అవార్డుల ప్రధానోత్సవం బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది అనంతగిరి మండలంలో మంగళవారం రోజున 2025 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ బోధన చేసినందుకు మండలంలో 13 మంది ఉపాధ్యాయులను సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన వారికి 16వ తేదీ న మండల విద్యా వనరుల కేంద్రం అనంతగిరి నందు ఘనంగా సన్మానం చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో హరిసింగ్, బి.వి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుర్ర పుల్లారెడ్డి, బుర్ర నరసింహారెడ్డి మరియు ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులు అని ముఖ్య అతిథులు పేర్కొన్నారు ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని ఉపాధ్యాయుల స్ఫూర్తి అత్యంత ప్రాధాన్యత గలదని సమాజం నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు ఉపాధ్యాయులు ఉత్తమ సేవలు అందించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు తర్వాత ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తదుపరి అమీనాబాద్ ఉద్యోగ మిత్ర మండలి సభ్యులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పప్పుల కృష్ణయ్య ని ఘనంగా సన్మానించినారు ఈ



కార్యక్రమంలో గోపతి కనకారావు, పాయిలి గురుస్వామి,రామినేని సతీష్ గోపతి ఉపేందర్, బొంకూరి చంద్రశేఖర్,హైమ,సి ఆర్ పి లు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం పై మండల స్థాయి అధికారుల సమావేశం



**మునగాల సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):-**

ఈనెల అక్టోబర్ 17 నుండి సెప్టెంబర్ 02 వరకు నిర్వహించే ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం పై మునగాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమావేశాన్ని స్థానిక ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి ,ఆరోగ్య సేవలు సులభంగా అందజేయడం లో ప్రజలను భాగస్వామ్యం అయ్యేటట్లుగా చూడాలని అధికారులను కోరారు. ఇఎన్టి ,నేత్ర పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర మరియు దంత పరీక్షలు, రొమ్ము ,గర్భాశయం ,ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, రక్తహీనత పరీక్షలు, టీబి పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధులకు ప్రత్యేక నిపుణులతో సంప్రదింపులు జరిపి చికిత్స చేయబడును అని అన్నారు. డాక్టర్ వినయ్ కుమార్ మరియు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందించాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని మండల రెవెన్యూ అధికారి సరిత ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి.భాస్కరరాజు ,అంగన్వాడీ సూపర్వైజర్లు సరిత, శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెం రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయండి

**రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన చేయని గత ప్రభుత్వం**

**శివన్న గూడెం కి నిరంధించే ఎదుల్ల రిజర్వాయర్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్ (పూర్తి సరఫరా స్థాయి) పెంచకుండా కిందికి ఉండేలా చూడండి**

**నారాయణపూర్,చౌటుప్పల్ మండలాలతోపాటు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ కి త్రాగునీటి కోసం శాశ్వత పరిష్కారం**

**చౌటుప్పల్ మండల సాగునీటి కోసం చిన్న మూసి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వెంటనే మొదలు పెట్టాలి**

**శివన్నగూడెం రిజర్వాయర్ పనుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**చండూరు/ హైదరాబాద్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గం లోని మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. శివన్న గూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్టిబ్యూషన్ నెట్వర్కు పనులు మొదలుకాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు. తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి, నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి



శివన్నగూడ రిజర్వాయర్ కు నీటిని తరలించేలా 1800 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నారు. ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే పాయింట్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్ ( పూర్తి సరఫరా స్థాయి) 437.375 గా నిర్ధారించగా,అక్కడి ఇంజనీర్లు దానిని 440 ఎఫ్ ఎస్ ఎల్ గా ఉండాలని పట్టుబడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎట్టి పరిస్థితుల్లో 440 ఎఫ్ ఎస్ ఎల్ కి ఒప్పుకునేది లేదని,నిర్ణయించిన 437 ఎఫ్ ఎస్ ఎల్ నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకువాలని అధికారులను ఆదేశించారు అవసరమైతే నేను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు. నియోజకవర్గంలోని నారాయణపూర్,చౌటుప్పల్ మండలం ప్రజల తాగునీటితో అవసరాలతో పాటు మల్కాపురంలో తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ(టి జి ఐ ఐ సి) ఏర్పాటుచేసిన పారిశ్రామిక పార్కు కూడా తాగునీటిని అందించేలా శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే శివన్న గూడెం రిజర్వాయర్ నుండి తాగునీరు అందించడానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఆ పనుల పురోగతిపై చర్చించారు. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండల సాగునీటి అవసరాల కోసం వాడుకోవడానికి మూసి నుండి చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కోసం సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. చిన్న మూసి వాగు నుండి మూసి నదిలోకి వృధాగా వెళ్తున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలం లోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్లు ఫోరం సభ్యులు ఎమ్మెల్యే కి తెలపడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మాల్ ఎస్ ఈ. శ్రీనివాసరెడ్డి, మర్రిగూడెం ఈ ఈ రాములు, చండూరు డి ఈ కాశీం లతో పాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి,సత్తిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లు పాల్గొన్నారు.



# తాడ్వాయి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్

**మునగాల సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి):-**

మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంను రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్.పద్మావతి రెడ్డి సహకారం తో సోమవారం ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ చేశారు. శాతావహన కాలం నాటి తాడ్వాయి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం శిథిల వ్యవస్థను ఉన్నందున దేవాలయం పునర్నిర్మాణం చేపట్టెందుకు దేవాదాయ శాఖ నుండి త్వరగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పటి వరకు తాడ్వాయి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం దేవాదాయ శాఖలో ఎన్రోల్మెంట్ కాలేదు. కేవలం ఆలయ పూజారికి ధూప, దీప, నైవేద్యాల, పేరుతో పూజారికి జీతాలు ఇస్తున్నారు. అతి త్వరలో దేవదాయ శాఖ అధికారి తాడ్వాయి గ్రామానికి వస్తున్నట్లు సమాచారం అందింది.



# హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనం రజాకార్ల పోరాటం - నాగరపు పాండు

## నైజాం, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదే



**చింతలపాలెం, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) :**

హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనం రజాకార్ల పోరాటమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరపు పాండు అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డిగూడెం గ్రామానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. పేదల హక్కుల కోసం, భూమి కోసం సాగిన పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయగలిగిందని గుర్తు చేశారు. పెట్టుబడిదారులు, భూస్వాముల దోపిడీకి, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎంతోమంది ప్రాణాలు అర్పించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి, హిందూ%-%ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా బిజెపి ఆర్ఎస్ఎస్ చూపుతున్నారని విమర్శించారు. రేషన్ కార్డులు, పింఛన్లు పేదలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. “తెలంగాణ అంటే కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులు అంటే తెలంగాణ” అని, 3 వేల మంది అమరవీరుల త్యాగాల వారసత్వాన్ని ఎర్రజెండా ముందుకు తీసుకువెళ్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లే వెంకటరెడ్డి, జిల్లా కమిటీ వట్టేపు సైదులు, మండల కార్యదర్శి కందుల సుందరమలేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను, గ్రామశాఖ కార్యదర్శి జంగాల పుల్లయ్య, మండల నాయకులు వీరబాబు, శీలం వెంకన్న, షేక్ జానీమియా, షేక్ మస్తాన్, వేముల భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చండూరు లో తాసిల్దార్ ఆఫీస్ ముట్టడి



**చండూరు సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

ఎమ్మార్పీఎస్ చండూరు మండల అధ్యక్షులు ఆకారపు యేసు మాదిగ ఆధ్వర్యంలోవికలాంగుల పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయలు పెంచాలని నేత గీత బీడీ కార్మికులు వితంతువులు వృద్ధులు ఒంటరి మహిళలకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని కండరాల క్షీణత కలిగినటువంటి వాళ్లకు 15 వేల రూపాయలు పెంచాలని దరఖాస్తు చేసుకున్న వాళ్లకు కొత్త పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చండూరు ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్, ఎమ్మార్పీఎస్ చండూరు పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్, గంటెకంపు విజయ్ కుమార్, గంటెకంపు ఆదాము, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆకారపు గణేష్, పార్వతమ్మ, లక్ష్మమ్మ,రాములమ్మ, బరిగల మారెమ్మ, పద్మమ్మ, దాసరి సువర్ణ, లక్ష్మయ్య, దండు వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడాలి
## తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి
## ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలి
## జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్



**నల్గొండ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో తిరుమలగిరి సాగర్, పోలీస్ స్టేషన్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ ను ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి ఎస్సైని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్. హెచ్. ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తువిషయంలో అలసత్వం వహించవద్దని ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమేస్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకుపోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలుచేయాలని అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని ఎస్పిసూచించారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,సాగర్ సిఐ శ్రీను నాయక్,తిరుమలగిరి ఎస్సై వీర శేఖర్, మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

## -మండల విద్యాధికారి సైదా నాయక్

హుజూర్ నగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి): విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు హుజూర్ నగర్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సైదా నాయక్ మాట్లాడుతూ రేపటి భావి భవిష్యత్తు తరానికి ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, ఈ డిజిటలైజేషన్ యుగములో విద్యార్థిని, విద్యార్థులను ఎంతో గొప్పగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులను శాలువా, మెమెంటో పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, పెనుగొండ శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాస్ రెడ్డి, దాడి నర్సిరెడ్డి, జహర్ అలం, మఠంపల్లి మండల విద్యాధికారి వెంకటాచారి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంకతి అప్పయ్య, వేముల శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, అత్తి వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.



# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

## ఫోటోగ్రాఫర్ల ఐక్యతను చాటాలి

## – జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగ చంద్రశేఖర్




**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో మండల ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దోర్నాల గణేష్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఫోటో ఎక్స్పో పోస్టర్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘానికి కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని, ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లు నెలకొన్న సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర కమిటీ చేస్తున్న కృషి ఎనలేనిదని సంఘం కోసం మనం మనం కోసం సంఘం తీరుగా ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ మన ఐక్యతను చాటే విధంగా హైదరాబాద్ నార్సింగ్ లో సెప్టెంబర్ 19, 20,21న నిర్వహించనున్న ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సలహాదారుడు రచ్చ వెంకటేష్, కార్యవర్గ సభ్యుడు చింతల రామకృష్ణ, మాజీ అధ్యక్షులు గుద్దేటి పాండు, మండల ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి మక్తల కృష్ణ, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానంద, కోశాధికారి రవ్వ నవీన్, కార్యవర్గ సభ్యులు సకినాల సిద్దేశ్వర, పెరమండ్ల అశోక్, ఏరవల స్వామి, చెరుపెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ఫెస్ట్ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

## యువతకు హెచ్ ఐ వి పై అవగాహన కార్యక్రమం

## అదనపు జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్. వేణుగోపాల్ రెడ్డి






**నల్గొండ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**

యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ డైట్ కళశాలలో లో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎల్. వేణుగోపాల్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా స్థాయి క్విజ్ కార్యక్రమ%శీ%నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వివిధ పాటశాలల 8వ, 9వ మరియు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారి సుధాకర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రం మేనేజర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమమం యొక్క ముఖ్య ఉద్దేశం యువతలో హెచ్ ఐ వి పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంపతయ్య ఉమ్మడి జిల్లా ఐ సి టి సి సూపరవైసర్, ప్రేమనాథ్ మరియు లింగస్వామి లు పాల్గొని నిర్వహించినారు. తదనంతరం మొదటి ద్వితీయ బహుమతి విజేత లైన జెడ్ పి హెచ్ ఎస్ చర్లపల్లి మరియు జి జి హెచ్ ఎస్ ఆర్ పి రోడ్డు పాటశాలల విద్యార్థుల కు స్థానిక డి ఇ వో కార్యాలయ సిబ్బంది బాలు మరియు వివిధ పాటశాలల ఉపాధ్యాయుల చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు.

# ఘనంగా ఒంటెద్దు నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



**మఠంపల్లి సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ ఒంటెద్దు నరసింహారెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ కి దిశానిర్దేశం చేస్తూ కార్యకర్తలు అందరినీ సమన్వయం చేస్తూ,రాష్ట్రస్థాయిలో పాలకవర్గాలకు తన వాక్చాతుర్యంతో ముచ్చమటలు పట్టిస్తున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి,ఇస్లావత్ బాలాజీ నాయక్,సీనియర్ నాయకులు కోట నాయక్,మండల ఉపాధ్యక్షులు ఇరిగెల వెంకటరెడ్డి,మాజీ సర్పంచులు కోలాహలం లక్ష్మీనరసింహరాజు,బేత వెంకటరెడ్డి,టీక్యా నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎల్లావుల నాగయ్య యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె మట్టయ్య,పార్టీ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్లు చిన్నపంగు రాజీవ్,బుడియ నాయక్,పలు గ్రామాల బిఆర్ఎస్ నాయకులు చిలికేశ్వరపు సైదులు, భూక్య రాముడు, మాన్సింగ్, రవి నాయక్, షేక్ రహీం, ఇరిగెల గోపాల్ రెడ్డి, గుండెపంగు నరసింహారావు మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మల్లెపల్లి, సెప్టెంబర్ 16, ( ప్రజా జ్యోతి)

మండలంలోని హైదరాబాద్-నాగార్జున సాగర్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పాశం విజయ (52) అనే మహిళా మృతి చెందింది. మల్లెపల్లి ఎస్సై అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అడిషర్ల పల్లి మండలం పాశం వారి గూడెం గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి భార్య విజయ అతని తమ్ముడు లింగారెడ్డి వారి గ్రామం నుండి మల్లేపల్లికి వారి ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదే రూట్ లో వస్తున్న కారు(%ూ 07జీచీ% 5505) అతి వేగంగా వచ్చి వారి ద్విచక్ర వాహనాన్ని గుద్దగా, ద్విచక్ర వాహనంపై ఉన్న లింగారెడ్డి,వెనుకాల ఉన్న విజయ కు తలకు బలమైన గాయాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ విజయ మరణించారు. లింగారెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలియజేశారు. మృతురాలి బంధువు ఫిర్యాదు మేరకు ఎస్ఐ అజ్మీరా రమేష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాట్టు తెలిపారు.



# ప్రజా పాలన దినోత్సవం లో పాల్గొననున్న శాసనమండలి చైర్మన్

**నల్గొండ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి ఉదయం 7 గంటల రాష్ట్ర శాసన మండలి ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అదే ఉదయం ఉదయం 10 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతియ పథకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు నలగొండ శాసనమండలి చైర్మన్ నల్లగొండ క్యాంప్ కార్యాలయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.



# విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

## భారీగా ఆస్తులను గుర్తించిన అధికారులు

**హైదరాబాద్,**

విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. మణికొండలోని నివాసంతోపాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధుల ఇండ్లలోనూ సోదాలు చేస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలు కొనసాగాయి. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయట పడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్పహాడ్లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు

## సోనూసూద్ సహా ఇద్దరు

## క్రికెటర్లకు ఇడి సమన్లు

**న్యూఢిల్లీ,**

మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.

# ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామా కేసు

## మండలి ఛైర్మన్‌కు హైకోర్టు షాక్

## ఖర్చుల కింద పదివేలు

## జమ చేయాలని ఆదేశాం

**అమరావతి**

ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి ఛైర్మన్ తరపు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ.10వేలు చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి ఛైర్మన్ తరపు న్యాయవాదికి స్పష్టం చేశారు. జయమంగళవెంకట రమణ..తొలుత టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు- వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి ఛైర్మన్ కె. మోషేజ్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను ఛైర్మన్ ఆమోదించ లేదు. ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి ఛైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి ఛైర్మన్ తరఫు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

# సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ అంతరాయం సమస్య ఎన్నాళ్లకు పరిష్కారం అయ్యేను !!!





నిడమానూరు, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి): గత కొద్దిరోజులుగా సోమవారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గౌండ్లగూడెంలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ లోవోల్టేజి సమస్య తీవ్రంగా ఉంటుందని గౌండ్లగూడెం గ్రామస్థులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు.అదేవిధంగా గౌండ్లగూడెంలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ వద్ద కంపచెట్లు,పిచ్చి మొక్కలు సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ కు పూర్తిగా అల్లుకపోవడంతో గౌండ్లగూడెంలో విద్యుత్ అంతరాయంతో పాటు లోవోల్టేజి సమస్య ఏర్పడిందని గ్రామస్థులు పలుమార్లు విద్యుత్ అధికారులకు సమాచారం అందించిన కూడా నేటి వరకు కూడా విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అసలే వర్షాకాలం...మరో వైపు దోమల కాలం .. ఈ సమయంలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ అంతరాయం ఏర్పడితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు తలెత్తే పరిస్థితి నెలకొంది .ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి గౌండ్లగూడెంలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ లోవోల్టేజి సమస్య, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. గత నెల రోజులుగా విద్యుత్ అధికారులకు సమాచారం చేరవేసిన కానీ పట్టించుకోకుండా కనీసం పట్టించుకున్న నాథుడే కరువైయ్యారని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామంలలో లోవోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని విషయం పై విద్యుత్ అధికారులుకు సమస్య గురించి వివరించినా కనీసం పరిష్కారం ఏమో దేవుడు ఎరుగు..కానీ లోవోల్టేజి సమస్య పరిష్కారం కోసం ప్రజలు ఎదురుకొంటున్నా కారణాలు ఏమిటి అని కనీసం తెలుకోకుండా ఉండడం కనీసం ఏఈ, లైన్ మెన్లు ఎవరు ఈవైపు కన్నెత్తి చూడలేని పలువురు ప్రజలు,రైతులు పేర్కొంటున్నారు.అధికారుల తీరుపై పలువురు రైతులు, స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**-సమస్యలు పట్టించుకోని విద్యుత్ అధికారులు**

గౌండ్లగూడెంలో విద్యుత్ సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు పలుమార్లు విద్యుత్ అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడం లేదని తెలిపారు.విద్యుత్ అధికారులకు లో ఓల్టేజ్ సమస్య గురించి ప్రజలు పలుమార్లు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం గమనార్హం.గౌండ్లగూడెంలో విద్యుత్ సరఫరా సమస్య గురించి స్థానిక అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడం గ్రామస్థులు లేదన్నారు. విషయం తెలుసుకొని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరకు శ్రీను విద్యుత్ అధికారులకు పలుమార్లు అధికారులకు ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు.

